# పిదప

అలారం మోగుతుంది

అందరూ లేచిపోతారు

దీపాలు మౌనం వహిస్తాయి

చీకటి తడుముకొంటుంది

మౌంట్ఎవరెస్ట్‌మీద పతాకాలు నవ్వి నవ్వి అలసిపోతాయి

మంచును ప్రేమించిన పర్వతారోహకులు, హిమకౌగిలిలో. . మరిలేవరు!

పొరుగుదేశం కలహప్రీతి ముసుగు ధరిస్తుంది

సరిహద్దుల్లో మృతదేహాలు నిదురిస్తాయి

01.06.92